సహాయ కలెక్టర్‌గా యశ్వంత్‌కుమార్ రెడ్డి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

తూర్పు గోదావరి జిల్లాకు నూతనంగా సహాయ కలెక్టర్‌గా యశ్వంత్ కుమార్‌రెడ్డి నియమితులయ్యారు. సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ కె.మాధవీలత, జెసి ఎన్.తేజ్‌భరత్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి పుష్పగుచ్ఛాలు అందించారు. 2022 ఐఎఎస్ బ్యాచ్‌కి చెందిన యశ్వంత్‌కుమార్‌రెడ్డి నంద్యాల జిల్లా కలుగొట్లపల్లె గ్రామానికి చెందినవారు. జెఎన్‌టియుకెలో 2012లో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ చేశారు. బెంగళూరులోని ఐఐటిలో రెండేళ్లపాటు పనిచేశారు. అనంతరం రాష్ట్ర పన్నుల అసిస్టెంట్ కమిషనర్ నాలుగేళ్లు పనిచేశారు. 2020లో ఐఆర్ఎస్‌గా ఎంపికయ్యారు. యుపిఎస్‌సి-2021లో 15వ ర్యాంకు పొందారు. మున్సిపల్ కమిషనర్ దినేష్‌కుమార్ తదితరులు ఆయనకు అభినందనలు తెలిపారు.

సకాలంలో అందని కూలి

- మూడు లేక నాలుగు వారాలకు ఒక సారి చెల్లింపు
- కుటుంబ పోషణకు తప్పని ఇబ్బందులు
- నిబంధనల ప్రకారం చెల్లింపుల్లో జాప్యం
- అప్పలపాలవుతున్న ఉపాధి కూలీలు

ప్రజాశక్తి రాజమహేంద్రవరం ప్రతినిధి

ఉపాధి కూలీలు ఆకలికేకలు పెడుతున్నారు. చేసిన పనికి సకాలంలో కూలి అందక ఇబ్బందులు పడుతున్నారు. కుటుంబ పోషణ నిమిత్తం అప్పులపాలవుతున్నారు. పని చేసిన మూడు, నాలుగు వారాలకు కూడా కూలి చెల్లించకపోవడమే ఈ దుస్థితికి కారణం.

ప్రతి ఏటా వేసవిలో ఉపాధి పనులను నిర్వహిస్తుంటారు. రోజువారీ వేలాది మంది కూలీలు పనులకు హాజరవుతుంటారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారం లేదా సాంకేతిక సమస్యలు, ఇతరాత్ర కారణాలైనా కూడా 15 రోజుల్లోగా చేసిన పనికి వేతనాలు చెల్లించాలి. కాని ఈ నిబంధనను కేంద్ర ప్రభుత్వం తిలోదకాలిస్తోంది. దీంతో ఉపాధి కార్మికులు పూట గడవక అప్పులు చేసి బతుకీడ్చుతున్నామని చెబుతున్నారు. క్షేత్రస్థాయి సిబ్బందికి సైతం జీతాల చెల్లింపు ఇబ్బందులను విధించటంతో అవస్థలు పడుతున్నారు. మరో వైపు కార్మికులు సమాధానం చెప్పలేక ఇబ్బందిపడుతున్నారు.

జిల్లాలో ముమ్మరంగా ఉపాధి పనులు

జిల్లాలో 2022-23కి గాను 58 లక్షల పనిదినాలు కల్పన

పెరవలి మండలం పక్కిలంకలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

ద్వారా సుమారు రూ.217 కోట్ల మేర వేతనాలు కూలీలకు అందజేశారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఇప్పటి వరకూ 10.05లక్షల పనిదినాలు కల్పించారు. వాటిలో గరిష్ఠంగా రాజానగరం నియోజక వర్గం 2.11 లక్షల పనిదినాలు నమోదు కాగా, గోపాలపురం నియోజకవర్గంలో 1.76 లక్షల పనిదినాలు పూర్తయి రెండో స్థానంలో ఉంది. నిడదవోలు నియోజక వర్గం కేవలం 2.27 లక్షల పనిదినాలు నమోదై జిల్లాలోనే చివరి స్థానంలో ఉంది. ఇప్పటి వరకూ ఈ పనులకు గాను కూలీలకు రూ.20 కోట్లు వేతనాల రూపంలో చెల్లించారు. మరో రూ.15 కోట్లు మెటీరియల్ కాంపోనెంట్‌కు వెచ్చించారు. కరోనా సమయంలో ఇతర పనులకు ఆటంకం కలిగినా ఉపాధి పనులు కొనసాగడంతో వ్యవసాయ కూలీలు కొంత ఊరట చెందారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలక భూమిక పోషించిన ఉపాధి పథకంపై ప్రభుత్వ నిర్లక్ష్యం వైఖరి పలు విమర్శలకు దారి తీస్తోంది.

రెండు లేక మూడు నెలలకోసారి

సాధారణంగా పనులు చేసిన కూలీలకు వారం వారం మస్టర్ల ప్రకారం వేతనాలు వక్కల వారీగా క్షేత్రస్థాయిలో సిబ్బంది ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తారు. ఆ చేసిన వారంలోపే వారి ఖాతాల్లో నేరుగా వేతన మొత్తాలు జమ అవుతాయి. బిజెపి ప్రభుత్వం 2014లో అధికారంలోకొచ్చినప్పటి నుంచి రెండు లేక మూడు నెలలకోసారి జమ చేయడం పరిపాటిగా వస్తోంది. గతంలో కూలి పనులకు సంబంధించిన బిల్లుల చెల్లింపు వెంటనే జరిగేది. మెటీరియల్ పనులకు సంబంధించిన బిల్లులు మాత్రమే ఆలస్యమవుతుండేవి. కానీ ఇప్పుడు సాధారణ పనులకు సంబంధించిన చెల్లింపులు కూడా నిలిపివేయడంతో కూలీల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. కూలీల్లో అత్యధిక మందికి కూలిపైనే ఆధారపడుతున్నారు. దానితోనే కుటుంబాన్ని పోషిస్తుంటారు..ఒక్కో కుటుంబంలో ఇద్దరు, ముగ్గురు చొప్పున ఉపాధి పనులకు వెళ్తుండటంతో బకాయిలు పెద్ద మొత్తంలో ఉంటున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఆరు, మరికొన్ని ప్రాంతాల్లో ఏడెనిమిది వారాల కూలి డబ్బుల బకాయిలు ఉన్నాయి. అవి ఎప్పుడు వస్తాయో అర్థంకాక ఎదురుచూస్తున్నారు.

అప్పు కూడా పుట్టడం లేదు

కిరాణాషాపుల్లో అప్పులు చేసి సరుకులు కొనుగోలు చేసిన వారికి వ్యాపారుల నుంచి ఒత్తిడి పెరిగింది. కొత్తగా అప్పు ఇచ్చేందుకు వారు ససేమిరా అంటున్నారు. దీంతో బయట అప్పులు చేయాల్సి వస్తుంది. గత మూడు వారాలుగా వేతనాలు రాలేదు. మేట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లను అడుగుతుంటే త్వరలోనే వస్తాయని చెబుతున్నారు. అధికారులు సైతం ఖచ్చితంగా చెప్పలేకపోతున్నారు.

- సిహెచ్.నాగరాజు, పక్కిలంక, తాళ్లపూడి మండలం

మార్చి నెలాఖరు వరకూ చెల్లించాం..

మార్చి నెలాఖరు వరకూ ఇప్పటివరకు బకాయిలను ప్రభుత్వం చెల్లించింది. ఉపాధి పనులకు సంబంధించి క్షేత్రస్థాయి సిబ్బంది ఎప్పటికప్పుడు ఎన్ఐసి సాఫ్ట్‌వేర్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. ప్రభుత్వ కూలీల నగదు నేరుగా వారి ఖాతాల్లోనే జమ అవుతోంది. ఈ ఏడాది కూడా సుమారు 60 లక్షల పనిదినాలు కల్పించాలని లక్ష్యంగా తీసుకున్నాము. ఆ దిశగా క్షేత్రస్థాయి సిబ్బందికి సూచించాము.

- రామ్ గోపాల్, డ్వామా పీడీ, తూర్పుగోదావరి జిల్లా

ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ మాధవీలత, ఎస్‌పి సుధ్ఫర్‌కమార్‌రెడ్డి

సిఎం పర్యటనా ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్

కొవ్వూరులో 24న సిఎం జగన్ పర్యటన నేపథ్యంలో ముందస్తు భద్రతా ఏర్పాట్లను పరిశీలించామని కలెక్టర్ మాధవీలత, ఎస్‌పి సుధీర్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల రూట్ మ్యాప్‌ను పరిశీలించారు. హెలీప్యాడ్, రోడ్ షో మార్గం, సభాస్థలి వరకు మొత్తం రూట్‌ను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం సభా ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్న గ్యాలరీలను పరిశీలించారు. రోడ్ షో దృష్ట్యా అత్యంత భద్రతా ఏర్పాట్లతో పాటు తగిన జాగ్రతలు తీసుకోవాలని మాధవీలత సూచించారు. ఎండల తీవ్రత దృష్ట్యా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బారికేడ్ల ఏర్పాటు, వాహనాల పార్కింగ్‌లపై ఆరా తీశారు. రహదారి పొడవునా ఎక్కడా బ్లాక్ హోల్స్ లేకుండా చూడాలని, రోడ్డుకిరువైపులా బారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. అంబులెన్స్ సేవలు కూడా అందుబాటులో ఉంచాలన్నారు. పెద్ద ఎత్తున ప్రజలు వచ్చే అవకాశం ఉన్నందున తగిన బందోబస్తు ఏర్పాటు చేస్తామని ఎస్‌పి తెలిపారు. ఈ సందర్భంగా ట్రైల్‌రన్ నిర్వహించారు. వారి వెంట జెసి ఎన్.తేజ్‌భరత్, ఆర్ఎంసి కమిషనర్ కె.దినేష్‌కుమార్, మున్సిపల్ చైర్మన భావన రత్నకుమారి, అడిషనల్ ఎస్‌పి పంకజ్‌కుమార్ మీనా, ఆర్‌డిఒలు, వివిధ శాఖల తదితరులున్నారు.

24న దళిత సంఘాల నిరసన

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్

దళితులపై దాడులు, దళితుల పథకాల నిలిపివేతకు వ్యతిరేకంగా 24న దళిత సంఘాల జెఎసి ఆధ్వర్యంలో నిరసన తెలియజేయనున్నామని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు, జెఎసి కన్వీనర్ జువ్వల రాంబాబు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొవ్వూరు నియోజక వర్గంలో 24న సిఎం జగన్ పర్యటన నేపథ్యంలో నిరసనకు పిలుపునిచ్చామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా దళితులపై దాడులు, హత్యలు పెరిగాయన్నారు. అక్రమ కేసుల్లో దళితులను ఇరికిస్తున్నారన్నారు. ప్రశ్నించే నాయకులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. వైసిపి ఎంఎల్‌సి అనంతబాబు దళిత యువకుడిని హత్యచేసి డోర్ డెలివరీ చేసినా ప్రభుత్వంలో చలనం లేదన్నారు. కోనసీమ అల్లర్ల కేసులో నిందితులపై కేసులు ఎత్తివేయడం దళితుల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసిందన్నారు. సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లింపు దారుణమన్నారు. అంబేద్కర్ విదేశీ విద్యా పథకం పేరు మార్చి జగన్ పేరు పెట్టారన్నారు. ఇది అంబేద్కర్‌ను అవమానించడమేనన్నారు. దళితులకు సంబంధించి 28 సంక్షేమ పథకాలను ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. అయినా దళిత మంత్రులు, ప్రజాప్రతినిధులు నోరు మెదపకపోవడం శోచనీయమన్నారు. ఈ నేపథ్యంలోనే నిరసన తెలియజేయనున్నట్టు తెలిపారు.

మొన్న

ఫ్లెక్సీల తొలగింపు

ప్రజాశక్తి వార్తకు స్పందన

గోపాలపురం : ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఫ్లెక్సీలను అధికారులు సోమవారం తొలగించారు. 'ఫ్లెక్సీలతో నిండిన ప్రభుత్వ కార్యాలయాలు' శీర్షికన ప్రజాశక్తి దినపత్రికలో వచ్చిన వార్తకు అధికారులు స్పందించారు. ఎంపిడిఒ కార్యాలయం వద్ద నెల రోజులైనా ఫ్లెక్సీలు తొలగించలేదు. దీనిపై ప్రజాశక్తిలో సోమవరం వార్త ప్రచురితమైంది. స్పందించిన అధికారులు వెంటనే వీటిని తొలగించారు. అలాగే ఆయా కార్యాలయాల వివరాలు కార్యాలయం బయట సూచిక బోర్డుపై ప్రదర్శించాలని స్థానికులు కోరుతున్నారు.

నిన్న

దివ్యాంగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా 'మర్రి'

ప్రజాశక్తి - కడియం

ఎపిజిఎస్‌డబ్ల్యూఎస్ దివ్యాంగ్జన్ ఉద్యోగుల సంఘం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కడియం మండలం మురముండ సచివాలయంఒ డిజిటల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న మర్రి కాశీవిశ్వనాథ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సచివాలయాల్లో సుమారు ఒక లక్షా ముప్పై వేల మంది యువతకి ఉద్యోగావకాశాలు కల్పించిన ముఖ్యమంత్రి జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తమ సమస్యలను ప్రభుత్వదృష్టిలో పెట్టి పరిష్కరించుకుందామని పిలుపునిచ్చారు.

సర్పంచ్ మార్గాని మృతికి పలువురి సంతాపం

ప్రజాశక్తి - కడియం

కడియపులంక సర్పంచ్ మార్గాని అమ్మాణి మృతికి పలువురు సంతాపం తెలిపారు. ఆదివారం రాత్రి ఆమె గుండెపోటుతో మృతి చెందిన విషయం విధితమే. జనసేన పార్టీకి చెందిన ఆమె కడియం జడ్‌పిటిసిగా గెలుపొందారు. జనసేన నుంచి రాష్ట్రంలో గెలిచిన ఏకైక జడ్‌పిటిసిగా ఆమె గుర్తింపు పొందారు. అయితే సర్పంచ్‌గా కొనసాగాలని భావించడంతో ఆమె జడ్‌పిటిసి పదవికి రాజీనామా చేశారు. ఆమె భర్త ఏడుకొండలు రాజకీయంగా అందరికీ సుపరిచితులు. అమ్మాణి గతంలో టిడిపి ఎంపిటిసిగా కూడా పనిచేవారు. సర్పంచ్ మతితో గ్రామంలో విషాదం అలముకుంది. ఆమె ఆకస్మిక మతి పట్ల రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్, చందన నాగేశ్వర్ సంతాపం వ్యక్తం చేశారు. పార్టీలకతీతంగా కడియపులంక గ్రామాభివృద్ధికి అమ్మాణీ చేసిన సేవలను కొనియాడారు. ఆమె మృతి బాధాకరమన్నారు. ఆమె భర్త ఏడుకొండలకు సానుభూతిని తెలిపారు. అలాగే జేగురుపాడు సర్పంచ్ యాదల సతీష్‌చంద్రస్టాలిన్, వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరజాల బాబు, రాష్ట్ర దేవాంగ సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ దొంతంశెట్టి వీరభద్రయ్య, వీరవరం సర్పంచ్ బత్తుల నలిని, దుళ్ల సర్పంచ్ కొండపల్లి పట్టియ్య, మాజీ సర్పంచ్ డాక్టర్ వెలుగుబంటి వెంకటాచలం, సొసైటీ చైర్మన్లు ఈదర దీన్‌దయాల్, తిరుమలశెట్టి శ్రీనివాసు, వెలుగుబంటి అచ్యుత రామ్, రాష్ట్ర శాప్ డైరెక్టర్ భీమిరెడ్డి నాగేంద్ర, కడియం మండల జెసిఎస్ కన్వీనర్ తాడాల చక్రవర్తి, కడియం మండల వ్యవసాయ సలహా కమిటీ అధ్యక్షులు ఈలి గోపాలం తదితరులు అమ్మాణీ మృతికి సంతానం తెలిపారు.

ఆట, పాట, మాటలతో

సృజనాత్మకతకు మెరుగులు

జెవివి పూర్వ రాష్ట్ర అధ్యక్షులు రవి కుమార్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఆటలు, పాటలు, మాటలు పిల్లల సృజనాత్మకతకు మెరుగులు దిద్దుతాయని జెవివి పూర్వ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చల్లా రవికుమార్ అన్నారు. రాజమండ్రి చిల్డ్రన్స్ క్లబ్ (ఆర్‌సిసి), గోదావరి బాలోత్సవం ఆధ్వర్యంలో వేసవి వినోదం పేరుతో జరిగిన వేసవి శిక్షణా శిబిరం ముగింపు సభ సోమవారం స్థానిక డిఎంహెచ్ స్కూల్ ఆవరణలో జరిగింది. ఈ సభకు గోదావరి బాలోత్సవం

ముగింపు సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శన

కన్వీనర్ పి.తులసి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా జెవివి పూర్వ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చల్లా రవికుమార్, రాజమండ్రి అర్బన్ స్కూల్స్ డిఐ దిలీప్‌కుమార్, చేతి రాత నిపుణులు రాజేష్ ఖన్నా, ప్రముఖ కార్టూనిస్ట్ శేఖర్, డిఎంహెచ్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు రాజాప్రసాద్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎన్.రాజా, కరాటే మాస్టర్ సుందరం, కోలాటం, నృత్య కళారూపాలు మాస్టర్ రమణ పాల్గొని మాట్లాడారు. ముగింపు సభలో జెవివి నాయకులు సిహెచ్.శ్రీరాములు మ్యాజిక్ షో, పిల్లల నృత్యాలు, కోలాటం విశేషంగా ఆకట్టుకున్నాయి.రాజమండ్రి చిల్డ్రన్ క్లబ్ నిర్వహించిన వేసవి శిక్షణా శిబిరంలో ఆత్మ రక్షణా పద్ధతులు, కరాటే , కోలాటం, నత్యాలు, డ్రాయింగ్, కార్టూన్, పేపర్ క్రాఫ్ట్, తెలుగు, ఇంగ్లీష్ చేతి రాత, థీమ్ గేమ్స్ వంటి 25 రకాల అంశాలపై శిక్షణ నిర్వహించడం ఎంతో అభినందనీయమని వక్తలు కొనియాడారు. గోదావరి బాలోత్సవం నిర్వాహకులు పి.తులసి మాట్లాడుతూ రెండేళ్లుగా ఆర్‌సిసి ఆధ్వర్యంలో ఇలాంటి శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది వేసవి శిబిరం ఎంతో ఉత్సాహంగా జరిగిందన్నారు. ఈ స్ఫూర్తితో భవిష్యత్‌లో వివిధ నివాస ప్రాంతాల్లోనూ ఇలాంటి శిబిరాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. అనంతరం శిబిరంలో పాల్గొన్న చిన్నారులకు, వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చిన వారికి అతిథుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందించారు. ఈ వేసవి శిక్షణా శిబిరంలో ఓరిగామి శిక్షణ చిట్టితల్లి, ఫన్ మాథ్స్, ఫన్ సైన్స్ శిక్షణ జెవివి నాయకులు కృష్ణసాయి, తెలుగు చేతి రాత శిక్షణ దొరబాబు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, కౌమార దశలో తదితర అంశాలపై ఫణిశ్రీ, పాటల శిక్షణ విజయగౌరి, అనిత తదితరులు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి చిల్డ్రన్స్ క్లబ్ సభ్యులు జ్యోతిర్మయి, స్వేచ్ఛ, వర్షిణి, భాస్కర్, దుర్గాభవాని, జెవివి నాయకులు మల్లికార్జునరావు, రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

ముగింపు సభలో మాట్లాడుతున్న డాక్టర్ రవికుమార్

అందరి సహకారంతో 'నన్నయ' అభివృద్ధి

ప్రజాశక్తి - రాజానగరం

ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలలు విశ్వవిద్యాలయ సిబ్బంది, అందరి సహకారంతో విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి చేస్తామని విసి కె.పద్మరాజు అన్నారు. యూనివర్సిటీ సెమినార్ హాల్‌లో ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎఫిలేటెడ్ కాలేజెస్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ సభ్యులు, డిగ్రీ, పీజీ కళాశాలల ప్రిన్సిపల్స్, కరస్పాండెంట్ల సమావేశం సోమవారం జరిగింది. దీనికి విసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అసోసియేషన్ నాయకులు యూనివర్సిటీ ఎఫిలేటెడ్ కాలేజెస్ అసోసియేషన్ నిర్వహిస్తున్న కార్యక్రమాలను, సమస్యలను విసి దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం విసి మాట్లాడారు. రాష్ట్రంలోనే ఎక్కువ అనుబంధ కళాశాలలు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి ఉండటం ఎంతో హర్షణీయమన్నారు. అందరూ కలిసి నన్నయ విశ్వవిద్యాలయ అభివృద్ధి కోసం కృషి చేద్దామని చెప్పారు. నన్నయ విశ్వవిద్యాలయానికి జాతీయ స్థాయిలో మంచి గుర్తింపును తీసుకొచ్చి రూసా నిధులను సమకూర్చి విశ్వవిద్యాలయాన్ని ప్రగతి పథంలోకి తీసుకెళ్దామన్నారు. అనుబంధ కళాశాలల్లో సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. నన్నయ విశ్వవిద్యాలయంతో పాటు జెఎన్‌టియుకె, ఎన్ఐటి తాడేపల్లిగూడెం, డాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీలు క్లస్టర్ యూనివర్సిటీలుగా ఉన్నాయని వాటి సేవలను వినియోగించుకుంటామన్నారు. అనుబంధ కళాశాలలు నాణ్యమైన ఉన్నత విద్యను విద్యార్థులకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ టి.అశోక్, సిడిసి డీన్ కె.శ్రీరమేష్, అఫిలియేటెడ్ కళాశాలల అసోసియేషన్ అధ్యక్షుడు కెఎల్.నరసింసరావు, ఉపాధ్యక్షుడు నారాయణరావు, హబీబుల్లా, సుగుణారెడ్డి, శివకుమార్ పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ఆల్రెడీ... అయిపోయారు సార్..! ఎప్పటి నుంచో... మా పని కూడా... వాళ్లే చేసేస్తున్నారు.!

వాలంటీర్ల సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - గోపాలపురం

ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య సంక్షేమ సారథులు వాలంటీర్లేనని, వారి సేవలు అభినందనీయమని ఎంఎల్ఎ తలారి వెంకట్రావు అన్నారు. సోమవారం గోపాలపురం ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో 3వ విడత వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన లబ్దిదారులకు అందిస్తున్న గొప్ప సేవకులు, సైనికులు వాలంటీర్లని కొనియాడారు. నియోజకవర్గంలో 1,248 మంది, గోపాలపురం మండలంలో 274 వాలంటీర్లు ప్రజలకు సేవలు అందిస్తున్నారని చెప్పారు. అందులో 243 మంది వాలంటీర్లకు సుమారు రూ.25 లక్షలు మేర పురస్కారాలు అందిస్తున్నట్లు తెలిపారు. వాలంటీర్లకు త్వరలో జీతాల పెంచే విధంగా, పర్మినెంట్ చేసేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామన్నారు. దీనికి సిఎం సానుకూలంగా స్పందించారన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో రూ.2 వేల కోట్ల మేర సంక్షేమ పథకాలు అందించామని, సుమారు రూ.500 కోట్లు అభివృద్ధి పనులు చేశామని తెలిపారు. అనంతరం వాలంటీర్లను సత్కరించారు. అలాగే ఎంఎల్ఎ తలారిని, సొసైటీ అధ్యక్షులు కూసం రామ్మోహన్ రెడ్డిని వాలంటీర్లు శాలువా, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఉండవల్లి సత్యనారాయణ, జడ్‌పిటిసి సభ్యులు కె.లలిత, ఎంపిడిఒ ఆర్.శ్రీదేవి, సర్పంచ్ పైడి శిరీష, పంచాయతీ కార్యదర్శి ఎస్.చిన్న వెంకయ్యమ్మ, చిట్యాల సొసైటీ అధ్యక్షులు దుగ్గిరాల రమేష్, మాజీ మండల అధ్యక్షులు ఖాదర్ వలీ, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్లను సత్కరిస్తున్న ఎంఎల్ఎ తలారి తదితరులు

30 మంది విజేస్ విద్యార్థులకు ఉద్యోగాలు

రాజానగరం : స్థానిక దివాన్ చెరువు విజేస్ ఫార్మసీ కళాశాలకు చెందిన 30 మంది విద్యార్థులు క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ఎంపికయ్యారు. సోమవారం బి.ఫార్మసీ 4వ సంవత్సరం పూర్తి చేసిన విద్యార్థులకు దివీస్ లేబొరెటరీస్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపికైన వారికి రూ.2.6 లక్షల వార్షిక వేతనం ఉంటుందని తెలిపారు. ప్రిన్సిపల్ డాక్టర్ నరేంద్ర మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులకు విద్యతో పాటు ఉద్యోగావకాశాలను కల్పించేందుకు ప్రతి ఏడూ క్యాంపస్ ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నామని తెలిపారు. కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ ఎన్‌విVI.జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తును ఉజ్వలంగా మార్చేందుకు అన్ని చర్యలూ తీసుకుంటున్నామన్నారు. కోర్సు పూర్తి చేసిన వెంటనే ఉపాధి కల్పనలో భాగంగా ప్రముఖ ఫార్మసీ కంపెనీల ఆధ్వర్యంలో క్యాంపస్ ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను అభినందించారు కళాశాల చైర్మన్ ఎం.శకుంతల మాట్లాడుతూ ఇంటర్వ్యూల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు అభినందించారు.

నేడు వేలువెన్నులో ఎన్‌టిఆర్ విగ్రహావిష్కరణ

ఉండ్రాజవరం : వేలువెన్నులో ఏర్పాటు చేసిన ఎన్‌టిఆర్ విగ్రహాన్ని నేడు ఆవిష్కరించనున్నట్టు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎంఎల్ఎ బూరుగుపల్లి శేషారావు తెలిపారు. ఎన్‌టిఆర్ శతజయంతి వేడుకల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ సందర్భంగా వేలివెన్నులో సభా ప్రాంగణ ఏర్పాట్లను ఆయన సోమవారం పరిశీలించారు. ఎన్‌టిఆర్ విగ్రహావిష్కరణతో పాటు, ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాలు, తూర్పుగోదావరి జిల్లా స్థాయి మినీ మహానాడు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజారపు ఎర్రన్నాయుడు, పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరవుతారన్నారు.

సిఎస్‌బి బ్రాంచి ప్రారంభం

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్

కొవ్వూరు ఆర్‌టిసి బస్టాండ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన సిఎస్‌బి బ్యాంక్‌ను హోం మంత్రి డాక్టర్ తానేటి వనిత సోమవారం ప్రారంభించారు. బ్యాంక్‌లోని వివిధ విభాగాలను, లాకర్ రూమ్‌లను ఆమె పరిశీలించారు. స్థానిక ప్రజలకు మేలైన బ్యాంక్ సేవలను అందించాలని బ్యాంక్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా బ్యాంకు సిబ్బంది మంత్రిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

చాగల్లులో డ్రోన్ సర్వే

ప్రజాశక్తి - చాగల్లు

జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకంలో భాగంగా చాగల్లు గ్రామంలో రెండు రోజులు డ్రోన్ సర్వే జరుగుతుందని తహశీల్దార్ కె.రాజ్యలక్ష్మి తెలిపారు. ఈ సర్వేతో జిరాయితీ, గ్రామకంఠం, ప్రభుత్వ భూములు, గ్రామస్తులు భూమి వివరాలను రికార్డు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

జీవ వైవిధ్యాన్ని కాపాడుకోవాలి

ప్రజాశక్తి - కడియం

జీవ వైవిధ్యాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యత అని ఎంఇఒ వి.లజపతిరాయ్ పేర్కొన్నారు. ప్రపంచ జీవవైవిధ్య దినోత్సవం సోమవారం కడియం జడ్‌పిహెచ్ఎస్ హెచ్‌ఎం టి.సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ జీవవైవిధ్య పురస్కార గ్రహీత, పర్యావరణ మిత్ర చిలుకూరి శ్రీనివాసరావు మాట్లాడారు. జీవవైవిధ్య పరిరక్షణ అవశ్యకతను వివరించారు. పర్యావరణాన్ని పరిరక్షించాలని, మొక్కలు విరివిగా నాటాలని పిలుపునిచ్చారు. తెలుగు మాస్టర్ జి.సత్యనారాయణ మాట్లాడుతూ భూమిపై అన్ని జీవులకు జీవించే హక్కు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దొరబాబు, రఫీ, రాజు, జూనియర్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం జీవవైవిధ్యాన్ని పరిరక్షిస్తామంటూ ప్రతిజ్ఞ చేశారు.

సార్వా సాగుపై అవగాహన

ప్రజాశక్తి- కడియం

కడియం ఆర్‌బికె వద్ద సోమవారం సార్వా సాగుపై అవగాహన సదస్సు ఎఒ ద్వారకాదేవి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాజమండ్రి వ్యవసాయ సహాయ సంచాలకులు డి.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. సార్వాలో కాలువలు తొందరగా నీటిని విడుదల చేస్తారన్నారు. కావున రైతులందరూ ముందస్తుగా వరినారు మడులు తయారు చేసుకోవాలన్నారు. విత్తనాలను ఆర్‌బికెలో అందుబాటులో ఉంచుతామన్నారు. ఇరిగేషన్ ఎఇ మాట్లాడుతూ జూన్ మొదటి వారంలో కాలువలకు నీరు విడుదల చేస్తామని చెప్పారు. కడియం ఆవలో రైతులు డ్రెయినేజీ సమస్యపై మాట్లాడారు. దీన్ని అధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యానవన అధికారి సుధీర్‌కుమార్, మత్స్య శాఖ అధికారి గోపాలరావు, రైతులు హాజరయ్యారు.

'స్కూజో' అవుట్‌లెట్ ప్రారంభం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

భారతదేశపు మొదటి లైవ్ పాప్సికల్ కాన్సెప్ట్, స్కూజో ఐస్ 'ఓ' మ్యాజిక్ అవుట్‌లెట్ రాజమహేంద్రవరంలో సోమవారం ప్రారంభమైంది. శ్యామలానగర్‌లో ఏర్పాటైన ఈ అవుట్‌లెట్ భారతదేశంలో 11వది కాగా రాష్ట్రంలో రెండోది. ఐస్ క్రీమ్ రంగంలో నైపుణ్యం కలిగిన స్కూజో తమ ఉత్పత్తుల్లో వినూత్న ఆవిష్కరణలు చేస్తూ దేశంలో అగ్ర శ్రేణి డెజర్ట్ బ్రాండ్‌గా స్థిరపడుతోందని స్కూజో ఐస్ 'ఓ' మ్యాజిక్ వ్యవస్థాపకుడు గగన్ ఆనంద్ తెలిపారు. ఐస్‌క్రీమ్ వాఫ్ఫల్స్, పాన్‌కేక్‌లు, మిల్క్‌షేక్‌లు, ఐస్ క్రీం కేక్‌లు, సండేస్ వంటి వివిధ రకాల డెజర్ట్‌లను కూడా అందిస్తుందని తెలిపారు. . యూనిట్ ఫ్రాంచైజీ భాగస్వామి మోగంటి మహేష్ మాట్లాడుతూ నేడు సరైన ఆహార పదార్థాలను ఎంపిక చేసుకోవడం కీలకంగా మారిందన్నారు. రుచి, నాణ్యతతో రాజీపడకుండా ఆరోగ్యకరమైన ఉత్పత్తులను కోరుకుంటున్నారన్నారు. వారికనుగుణంగానే తమ అవుట్‌లెట్ ఉండబోతుందన్నారు. స్కూజో ఐస్ 'ఓ' మ్యాజిక్-డెజర్ట్ కేఫ్‌ని సందర్శించాలని కోరారు. జొమోటో, స్విగ్గీల్లోనూ తాము డెలివరీ చేస్తామని తెలిపారు.

నేరాలు ఘోరాలు

వృద్ధుడిపై కత్తితో దాడి

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం పులిమేరు నుంచి చదలాడ రహదారిలో సోమవారం మొక్కలకు నీరు పోస్తున్న గవరసాన వెంకటరావు అనే వృద్ధుడిపై ఒక వ్యక్తి కత్తితో రెండు భుజాలపై దాడి చేసి పరారయ్యారు. ఈ సంఘటన చూసిన చుట్టుపక్కల వారు వెంటనే గాయపడిన వృద్ధుడిని కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఈ సంఘటన తెలిసిన పోలీసులు విచారణ ప్రారంభించారు.

125 మద్యం సీసాల స్వాధీనం

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలం జార్జిపేట పోలీస్ చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక వ్యక్తి అక్రమంగా టాటా ఇండికా వెస్ట కారు లో మద్యం తీసుకువెళుతుండగా అదుపులోకి తీసుకుని మొత్తం 125 మద్యం బాటిల్స్ను స్వాధీనం చేసుకున్నట్లు కోరంగి ఎస్ఐ శ్రీనివాస్ కుమార్ తెలిపారు. పెద్దాపురం మండలం కుమారపురానికి చెందిన ఎ.రామకృష్ణను అదుపు లోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

అక్రమంగా తరలిస్తున్న మద్యం స్వాధీనం

ప్రజాశక్తి - యానాం

యానాం నుంచి అక్రమంగా ఆంధ్రాప్రాంతానికి మద్యం తరలిస్తున్న వ్యక్తులను పట్టుకున్నట్లు సోమవారం ఎస్ఐ శేరు నూకరాజు తెలిపారు.ఈ సందర్భంగా రాజోలు సమీపంలోని మలికిపురానికి చెందిన ఉండమట్ల చిట్టిబాబు, ఉండమట్ల ప్రసాద్ యాక్టివాబైక్పై రాయల్ గోల్డ్ కప్ 750ఎమ్ఎల్ 60 మద్యం బాటిల్స్ ను తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. బైక్ తో పాటు మద్యంను స్వాధీనం చేసుకున్నామన్నారు.

మరో ఘటనలో 36 మద్యం బాటిల్స్ స్వాధీనం...

యానాం నుంచి ఇద్దరు వ్యక్తులు గిరియాంపేటకు చెందిన సంగాడి వెంకటరమణ, కర్రి ధర్మారావులు బైక్పై వెళుతుండగా అనుమానం వచ్చి కురసాంపేట బ్రిడ్జి వద్ద ఆపి తనిఖీ చేయగా వారివద్ద నుంచి మెన్షన్ హౌస్ 180ఎంఎల్ బాటిల్స్ 36,నాకౌట్ బీర్లు 34 బాటిల్స్ మద్యాన్ని ను బైరవపాలెంకు తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

మోటార్ సైకిళ్ల చోరీ కేసులో నిందితులకు జైలు

ప్రజాశక్తి - ఆలమూరు

నాలుగు మోటార్ సైకిళ్లు దొంగిలించిన నేరం రుజువు కావడంతో ముగ్గురికి రెండేళ్ల చొప్పున కఠిన కారాగార శిక్ష రూ.ఐదువేల చొప్పున జరిమానా విధిస్తూ ఆలమూరు జెఎఫ్సిఎం కోర్టులో జడ్జి డాక్టర్ కె.దీప్తి దైవ కప సోమవారం తీర్పు ఇచ్చారు. ఎస్ఐ ఎస్.శివప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పెద్దపళ్ల చెందిన కంచర్ల జార్జి బిన్ని, చపల ప్రసన్న కుమార్, పినపల్ల చెందిన షేక్ ఇబ్రహీంలు కలిసి డిసెంబర్ 2022, జనవరి 2023 నెలల్లో మూడు బైకులు దొంగిలించారు. దీనిపై ఫిర్యాదుల మేరకు వీరిని అదుపులోకీ తీసుకుని విచారించగా నేరం ఒప్పుకోవడంతో వారిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. వాదనలు విన్న జడ్జి నిందితులకు పై విధంగా శిక్షలు విధించారని ఎస్ఐ తెలిపారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరపున ఏపిపి విల్లా శ్రీరాములు వాదనలు వినిపించారు. అదుపుకు హెడ్ కానిస్టేబుల్ జి.ప్రభాకర్రావు సహకారం అందించారని ఎస్ఐ తెలిపారు.

వ్యభిచార గృహంపై పోలీసుల దాడి

ప్రజాశక్తి-రావులపాలెం

రావులపాలెం సెంటర్లో హైవే పక్కనేకొద్ది రోజులుగా నిర్వహిస్తున్న వ్యభిచార గృహంపై పోలీసులు సోమవారం దాడి చేసి ఇద్దరు నిర్వాహకులతో పాటు ఇద్దరు విటులను అరెస్ట్ చేశారు. వివరాలను రావులపాలెం ఎస్ఐ ఎం.వెంకటరమణ వెల్లడించారు. ఒక గృహంలో వ్యభిచార నిర్వహిస్తున్నట్లు వచ్చిన సమాచారం పై రావులపాలెం సిఐ రజనీ కుమార్, ఎస్ఐ ఎం.వెంకట రమణ సిబ్బంది వ్యభిచార గృహంపై దాడి చేశారు. వ్యభిచార నిర్వాహకులను విటులను అదుపులోకి తీసుకొని విచారించారు. ఇద్దరు విటు లను అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమో దు చేసి వారిని కొత్తపేట కోర్ట్ నందు హాజరు పరిచామన్నారు.

గంజాయిని తరలిస్తున్న నలుగురు అరెస్ట్

ప్రజాశక్తి - గోపాలపురం

గంజాయిని అక్రమంగా తరలిస్తున్న నలుగురిని అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కొవ్వూరు కోర్టుకు తరలించామని ఎస్ఐ కె.రామకృష్ణ తెలిపారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు సోమవారం తనిఖీ చేపట్టారు. గోపాలపురం శివారు గంజాయిని అమ్ముతున్న కోడికోట మండలం గూడలకు చెందిన కన్నెం బ్రహ్మయ్య, ఏలూరు జిల్లా పోలవరంకు చెందిన తూరపాటి జమున, గోపాలపురం పెద్దగూడెం చెందిన వర్ర దుర్గాప్రసాద్, కొయ్యలగూడెంకు చెందిన కుర్రెళ్ల నాగేంద్రలను అరెస్టు చేశారు. వారి నుంచి 20 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దేవరపల్లి సిఐ ఎ.శ్రీనివాస్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఉరి వేసుకుని యువకుని ఆత్మహత్య

ప్రజాశక్తి - నిడదవోలు

లాడ్జిలో ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన నిడదవోలు పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న శ్రీనివాస లాడ్జిలో సోమవారం చోటు చేసుకుంది. మృతుడు నిడదవోలు మండలం తాడిమళ్ల గ్రామానికి చెందిన కంభంపాటి సత్తిబాబు(33)గా పోలీసులు గుర్తించారు. సత్తిబాబు లారీ డ్రైవర్గా పని చేస్తున్నాడు. ఆదివారం రాత్రి 9 గంటల సమయంలో లాడ్జిలో రూమ్ తీసుకున్నాడు. సోమవారం బయటకు రాకపోవడంతో లాడ్జి యజమాని వెళ్లి చూశారు. ఉరివేసుకున్నట్లు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. టౌన్ పోలీస్ స్టేషన్ రైటర్ చింత రాజు కేసు నమోదు చేశారు.

చిత్రలేఖనంపై అవగాహన

ప్రజాశక్తి - తాళ్లపూడి

వేసవి శిక్షణ తరగతుల్లో భాగంగా తాళ్లపూడి గ్రంథాలయంలో సోమవారం చిత్రలేఖనంపై ఏలూరుకు చెందిన డ్రాయింగ్ టీచర్ ఆదినారి శ్రీనివాస్ అవగాహన కల్పించారు. విద్యార్థులతో పలురకాల బొమ్మలు గీయించారు. ఉత్తమ చిత్రాలు గీసిన విద్యార్థులను అభినందించారు. పుస్తక పఠనం, కథలు చదివించి మ్యూజికల్ ఛైర్స్ ఆడించారు. చదువుతో పాటు ఆటలు, చిత్రలేఖనం వంటి వాటిపైనా దృష్టి పెట్టాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకుడు నరేష్ పాల్గొన్నారు.

యానాం వార్తలు

దేవస్థానం భూకబ్జాదారునిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - యానాం

దరియాలతిప్పలో ఉన్న దేవదాయ శాఖకు సంబంధించిన భూమిని కబ్జా చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని దరియాలతిప్ప, సీతారాంనగర్, బాలయోగి కాలనీ గ్రామ పెద్దలు ఆర్ఎఒ మునిస్వామిని కలిసి సోమవారం వినతి పత్రం అందజేశారు. దేవస్థానానికి సంబంధించిన భూమిని ఆక్రమించి, అనధికారికంగా మైనింగ్ చేస్తున్నాడని, దానివల్ల రోడ్లు పాడైపోతున్నాయని అందువల్ల గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. మైనింగ్ ద్వారా పొందిన అధిక మొత్తాన్ని ప్రభుత్వం ద్వారా రికవరీ చేసుకోవాలని, దేవస్థానం భూమి చుట్టూ ఫెన్సింగ్ వేసి, దేవస్థానం భూమని బోర్డు పెట్టాలని కోరారు.

ఆర్ఎఒకు వినతి పత్రం అందిస్తున్న గ్రామస్తులు

కార్యక్రమంలో బెజవాడ నిరంజన్ రావు,మెల్లం చిన్న, సబ్బతి శ్రీనివాసరావు, మోకా బుజ్జి, సబ్బతి లోకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఆర్ఎఒ పర్యటన

తాగునీరు వ్యర్థాలతో కలుషితమై చెడువాసన వస్తున్నాయని అవే తాగాల్సి వస్తుందని మెట్టకూరు, రమాబాయి నగర్ కనకాలపేట గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పిడబ్ల్యుడి అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ మేరకు ప్రజల నుండి ఫిర్యాదులు రావడంతో సోమ వారం ఆర్ఎఒ మునిస్వామి ఆయా గ్రామాల్లో పర్యటించారు. త్వరితంగా సమస్యకు పరిష్కారం చూపాలని ఆర్ఎఒ మునిస్వామి స్థానికులు కోరారు. అనంతరం గ్రామాల్లో ఉన్న వాటర్ ట్యాంకులను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు.

బిఎస్ఐ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా కుటుంబరావు

ప్రజాశక్తి - తాళ్లరేవు

డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ స్థాపించిన బుద్ధిస్ట్ సొసైటీ అఫ్ ఇండియ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శిగా ప్రముఖ న్యాయవాది యడ్ల కుటుంబరావు నియమితులయ్యారు.

బాధ్యతలు తీసుకుంటున్న కుటుంబరావు

విజయవాడ, ఉండవల్లిలో రాజాగృహాలో జరిగిన బౌద్ధ మహాసభలో రాష్ట్ర బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు వై. హరిబాబు, ఉపాధ్య క్షులు మట్టా వెంకట్రావు, రాష్ట్ర బౌద్ధ మహాసభ అధ్యక్షులు పిల్లి రాంబాబులు ఈబాధ్యతలను తనకు అప్ప జెప్పినట్లు కుటుంబరావు తెలిపారు. ఈ సందర్భంగా వారికి కుటుంబరావు త కృతజ్ఞతలు తెలియజేశారు.

విశ్వనాథరెడ్డి మృతికి సంతాపం

ప్రజాశక్తి - పెద్దాపురం

అరసం పూర్వ అధ్యక్షులు ఆచార్య కేతు విశ్వనాధ రెడ్డి మృతి కి పెద్దాపురం సాహితీ స్రవంతి తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. సోమవారం సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ జోష్యుల కష్ణ బాబు మాట్లాడుతూ కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత, కథా రచయిత, విమర్శకులు, పరిశోధకులు అయిన విశ్వనాథ రెడ్డి మరణం తెలుగు సాహితీ లోకానికి తీరని లోటన్నారు. కడప జిల్లా గ్రామ నామాలపై పరిశోధన చేసి డాక్టరేట్ అందుకున్న ఆయన రాయలసీమ తెలుగు కథా సాహిత్యానికి చిరునామగా నిలిచారన్నారు. కార్యక్రమంలో సాహితీ స్రవంతి కార్యదర్శి కొత్త శివ, వంగలపూడి శివకృష్ణ, చల్లా విశ్వనాథం తదితరులు నివాళులర్పించారు.

సొంత జిల్లాలకు బదిలీ చేయాలి

- కలెక్టర్, ఎస్పిలకు పోలీసుల భార్యల వినతి

ప్రజాశక్తి - కాకినాడ

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కాకినాడ నుండి రంపచోడవరం, చింతూరు సబ్ డివిజన్లలోనో అడవి ప్రాంతంలో పనిచేస్తున్న తమ భర్తలను జీవో నెంబర్ 71 ప్రకారం సొంత జిల్లాలలోకి బదిలీ చేయాలని కోరుతూ పోలీసుల భార్యలు, వారి కుటుంబ సభ్యులు జిల్లా పోలీస్ అధికారి ఎస్ సతీష్ కుమార్, జిల్లా కలెక్టర్ కృతిక శుక్లాలకు సోమవారం వినతి పత్రాలను సమర్పించారు. 2022లో తూర్పుగోదావరి జిల్లా... జిల్లాల విభజనలో అల్లూరి సీతారామరాజు జిల్లా నూతనంగా ఏర్పాటు అయినపుడు ఆ జిల్లాలో రంపచోడవరం, చింతూరు సబ్ డివిజన్లకు తమ పోలీస్ భర్తలను బదిలీ చేశారన్నారు. తిరిగి వారి బదిలీల గురించి పాత తూర్పుగోదావరి జిల్లాలో చేయాలని కోరామని తెలిపారు. ఇప్పుడు బదిలీల సమయంలో వారిని అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలోని వారిగా పరిగణించి అదే జిల్లాలో బదిలీ చేస్తున్నారని ఆయా పోలీసుల భార్యలు ఆవేదన వ్యక్తం చేశారు. తామొకచోట తమ భర్తలు ఒక చోట పని చేయడం వల్ల ఆర్థిక బాధలు, కుటుంబ, అనారోగ్య సమస్యలు వల్ల తాము చాలా మనోవేదనలకు గురవుతున్నామని చెప్పారు. ఏజెన్సీ అయిన అల్లూరి సీతారామరాజు జిల్లాలో రెండేళ్ల నుండి ఐదేళ్ల సర్వీసు పూర్తయిన వారిని సొంత జిల్లా, కాకినాడ జిల్లాలోనూ లేదా మైదాన ప్రాంతాలలోకి బదిలీ చేయాలని కోరుతున్నారు. సోమవారం నుండి ప్రారంభించిన బదిలీలలో తమ భర్తలను సొంత జిల్లాలకు బదిలీ చేసి తమ ఆవేదన అర్థం చేసుకోవాలని పోలీసుల భార్యలు ఎస్పి సతీష్ కుమార్, కలెక్టర్ కృతికా శుక్లాలను వేడుకున్నారు.

సొంత జిల్లాలకు బదిలీ చేయాలని కోరుతున్న పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యులు

సుభాష్కు 'అరబిందో' ఆర్థిక సాయం

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ జిల్లాకు చెందిన వర్ధమాన టెన్నిస్ క్రీడాకారుడు పెనుపోతుల లక్ష్మి సాయి సుభాష్కు అంతర్జాతీయ స్థాయి శిక్షణ కోసం అరబిందో ఫార్మ ఫౌండేషన్ రూ. 6 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేసింది. ఉప్పాడ కొత్తపల్లి మండలం యండపల్లి గ్రామానికి చెందిన సుభాష్ ఆంధ్ర ప్రదేశ్ అండర్ -18 నేషనల్ టెన్నిస్ ప్లేయర్గా ఉన్నారు. ప్రస్తుతం ఇండియాలో 98వ ర్యాంక్లో కొనసాగుతున్న సుభాష్ జాతీయ స్థాయిలో వివిధ పోటీలలో ప్రతిభకనబరచి ఎన్నో మెడల్స్ సాధించారు. సుభాష్ అంతర్జాతీయ స్థాయి ఆటకు అవసరమైన మెళకువల్లో శిక్షణ పొందడానికి కుటుంబ ఆర్థిక పరిస్థితులు సహకరించని కారణంగా అరబిందో ఫార్మా ఫౌండేషన్ సహకారం కోరారు. ఎంపి వంగా గీత, కాకినాడ సెజ్ ప్రాజెక్ట్ హెడ్ జి.సీతారామయ్య సోమవారం ఎంపి కార్యాలయంలో ఈ సాయాన్ని సుభాష్ తండ్రికి అందజేశారు. అరబిందో ఫార్మా ఫౌండేషన్ చేస్తున్న సేవలను ఎంపి అభినందించారు. శిక్షణ కోసం పెద్దమొత్తంలో సాయం చేస్తున్నందుకు అరబిందో ఫార్మా డైరెక్టర్లు నిత్యానందరెడ్డి, శరత్ చంద్రారెడ్డిలకు సుభాష్ కుటుంబసభ్యులు కృతజ్ఞలు తెలియచేశారు.

ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న ఎంపి గీత అరబిందో ఫార్మా ఫౌండేషన్ ప్రతినిధులు

మస్టర్లలో అక్రమాలపై విచారణ

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం రాయ భూపాల పట్నంలో జరిగిన ఉపాధి హామీ పనుల్లో అక్రమ మస్తర్లు జరిగినట్లు వచ్చిన ఆరోపణలపై పంచాయతీ రాజ్ రాష్ట్ర క్వాలిటీ కంట్రోల్ బోర్డ్ అధికారి వరప్రసాద్ ఆధ్వ ర్యంలో సోమవారం రాయ భూపాలపట్నంలో బహిరంగ విచారణ జరిపారు. ఈ విచారణలో ఎంత మందికి జాబు కార్డులు ఉన్నాయి, ఎంతమందికి వంద రోజులు పని కల్పించారు, ఎవరి పేరున బోగస్ మస్తర్లు వేశారు అన్న అంశాలపై విచారణ జరిపి బోగస్ మాస్టర్లు వేసినట్లు గుర్తించారు. ఈ సందర్భంగా వారు పర్యవేక్షణ లోపం కారణంగానే బోగస్ మస్తర్లు జరిగాయన్నారు. ఈ మేరకు ఎపిడి భాను ప్రకాష్, ఎపిఒ పి.స్వామిల నుండి వాగ్మూలం తీసుకున్నారు ఈ నివేదికను కమిషనర్కు అందజేస్తామని, మూడు రోజులలో బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. విచారణలో అంబుడ్స్ మన్ జ్యోతి పాల్గొన్నారు.

గ్రామ సభలో విచారణ చేస్తున్న అధికారులు

వృద్ధులకు దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి - కాకినాడరూరల్

రమణయ్యపేట ఎపిఐఐసి కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో కొప్పిశెట్టి సురేష్- అనిత దంపతుల సౌజన్యంతో వృద్ధులకు నూతన వస్త్రాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మితాహారం తీసుకోవాలని, వృద్ధాప్యంలో ఆందోళన, ఒత్తిడి, కోపతాపాలు, నిరాశ తగదన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామ చేయాలని, ఉప్పును పరిమితంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, డాక్టర్ శిరీష, డాక్టర్ కుమార్ యాదవ్, రాజా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను సత్కరిస్తున్న ఎంపి గీత, కలెక్టర్ కృతికా శుక్లా అధికారులు

సంక్షేమ హాస్టల్లో టెన్త్ విద్యార్థులకు సత్కారం

ప్రజాశక్తి - కాకినాడ

జిల్లాలో వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ వసతి గృహాల్లో చదువుతు పదో తరగతి పరీక్షా ఫలితాల్లో 500 పైబడి మార్కులు సాధించిన 16 మంది విద్యార్థినీ-విద్యార్థులు, తల్లిదండ్రులను సోమవారం కలెక్టరు కార్యాలయంలో కాకినాడ పార్లమెంటు సభ్యురాలు వంగా గీత, కలెక్టర్ కృతికా శుక్లా, జెసి ఎస్.ఇలాక్కియా విద్యార్థులకు జ్ఞాపిక, డిక్షనరీ, ప్రశంస పత్రాలతో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమాధికారి ఎస్విఎస్. సుబ్బలక్ష్మి, కాకినాడ, తుని, పెద్దాపురం డివిజన్ల సహాయ బిసి సంక్షేమాధి కారులు టివిబి ప్రసాద్, ఎన్.రాజేశ్వరి, వసతి గృహాల సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ 3వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు :: కాకినాడ

H.M.O.P.No. 130/2022

బిట్వీన్:
కర్రి శ్రీనివాసు ...పిటీషనరు
మరియు
కర్రి సత్యవాణి ...రెస్పాండెంటు

రెస్పాండెంటు:
కర్రి సత్యవాణి, భర్త: కర్రి శ్రీనివాసు, తండ్రి: బి.అప్పారావు, యోగా ఇనస్ట్రక్టర్, డో.నెం.7-1-21, బాలభవన్ దగ్గర, గాంధీ నగర్, కాకినాడ-533 004.

పై నెంబరు పిటీషను (దావా)లో పిటీషనరు, రెస్పాండెంటు నుండి విడాకులు కొరకు కోర్టు వారిని ఆశ్రయించినారు. రెస్పాండెంటు అయిన మీరు ఎన్నిసార్లు సమన్లు కోర్టు ద్వారా పంపినప్పటికీ మీరు ఉద్దేశపూర్వకంగా నిరాకరించుచున్నారు. కనుక ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా ఈ పిటీషను (దావా) **ది.14-06-2023న మీ యొక్క హాజరు కొరకు వాయిదా వేయడమైనది.** కనుక ఆరోజున అనగా ది.14-06-2023వ తేదీన మీరు ఉదయం గం॥10:30 ని॥లకు హాజరు కాని ఎడల పై పిటీషను (దావా) లో మీ పరోక్షమున శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
నల్లం వేణు గోపాలరావు
వాసిరెడ్డి కొండలరావు
కాకినాడ, అడ్వకేట్స్, కాకినాడ.
22-5-23. సెల్: 98494 11285

క్రికెట్ టోర్నీ విజేత గురజనపల్లి జట్టు

ప్రజాశక్తి -కరప

కరప జడ్పి ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న దా క్రికెట్ కార్నివాల్ టోర్నమెంట్ విజేతగా గురజానపల్లి జట్టు నిలిచి ట్రోఫీని కైవసం చేసుకుంది. సీజన్ వన్గా రాత్రి పూట ఫ్లడ్ లైట్ల వెలుగులో ఈ నెల 16వ తేదీ నుంచి కరప యూత్ ఆధ్వర్యంలో ప్రారంభించిన క్రికెట్ నాకౌట్ టోర్నమెంట్లో కరప, కాజులూరు మండలానికి చెందిన 44జట్లు పాల్గొన్నాయి. సెమీఫైనల్ లో కరప వారియర్స్, గురజానపల్లి, నక్క వారి పేట, శివ లైన్స్ జట్లు తలపడగా ఈ జట్ల నుండి గ్రాండ్ ఫైనల్ కు గురజానపల్లి, కరప వారియర్స్ జట్టులు చేరుకున్నాయి. ఆదివారం రాత్రి నిర్వహించిన ఫైనల్ మ్యాచ్ లో గురజానపల్లి జట్టు నిర్ణీతమైన 6 ఓవర్సులో నాలుగు వికెట్లు కోల్పోయి 87 పరుగులు చేసింది. కరప వారియర్స్ జట్టు 6 ఓవర్లో ఆరు వికెట్లు కోల్పోయి 84 పరుగులు చేయ గలిగింది. మూడు పరుగులు తేడాతో విజేతగా గురజానపల్లి జట్టు నిలిచింది. ఫైనల్ లోని మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్గా దివాకర్ గురజానపల్లి, బెస్ట్ బ్యాట్ మాన్ సలాది నాగేంద్ర కరప వారియర్స్, బెస్ట్ బౌలర్గా ముద్రగడ అయ్యప్ప స్వామి, ఆల్రౌండర్గా సలాది నాగేంద్ర కరప వారియర్స్ గా కైవసం చేసుకున్నారు.

విజేత జట్టు నిలిచిన గురజానపల్లి జట్టురూ 25,000 నగదు, ట్రోఫీని కైవసం చేసుకోగా, రన్నర్స్గా కరప వారియర్స్ రూ15వేల నగదు అందుకున్నారు. ఈ సందర్భంగా ముగింపు కార్యక్ర మంలో ముఖ్యఅతిథిగా జడ్పిటిసి వై సుబ్బారావు, ఎంపిపి పెంకె శ్రీ లక్ష్మీ సత్తిబాబు, గ్రామ సర్పంచ్ సాదే ఆశాజ్యోతి, రెడ్డిపల్లి వర రమేష్, వైస్ ఎంపిపి పి.భీమేశ్వరరావు, పోలిశెట్టి తాతీలు, డాక్టర్ బోండా సూర్యా రావు, గోన శ్రీనివాస్, నక్కా సత్తిబాబు విజేతలకు ట్రోఫీలను అందజేశారు.

ట్రోఫీని అందుకుంటున్న గురజనపల్లి జట్టు

CHANGE OF NAME

I, **ELIPE ANNAVARAM,** W/o. **CHINA SATYANARAYANA,** R/o. D.No. 3-193, Pathigondhi Village, P.Mallavaram Grampanchayathi, Tallarevu Mandal, Kakinada Dist., A.P. India. I declare that My Name & My Father and Mother Name was wrongly written as **YELIPE ANNAVARAM & KASI RAMUNA & KASI GANGA** on My **Passport No: N9957208.** The Actual and Correct Name is **ELIPE ANNAVARAM & KASI RAMUDU & KASI GANGALAMMA.** Hence here after all documents & correspondence will be continue with My New Name and My Father & Mother New Name **ELIPE ANNAVARAM & KASI RAMUDU & KASI GANGALAMMA** vide Affidavit Dt. 06-05-2023.

మెరిట్ విద్యార్థులకు నగదు పురస్కారాలు

ప్రజాశక్తి -యు. కొత్తపల్లి

ఇటీవల నిర్వహించిన పదవ తరగతి, ఏడవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించి ప్రతిభను కనబరిచిన ఇసుకపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న విద్యార్థులకు గొర్ల వెంకట్రావు మంగయ్యమ్మ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఛైర్మన్ గొర్ల పెద్దిరాజు, భార్య సునీతలు సోమవారం నగదును అందజేశారు పంచాయతీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పదవ తరగతి లో ప్రతిభ పని కనబరిచిన ఏ.లోకేష్ చంద్ర అర్జున్, పాలెపు సుజాత వెయ్యి రూపాయల చొప్పున, ఏడవ తరగతిలో ప్రతిభను కనబరిచిన నగరపు సత్య ప్రసన్న రూ.500 అందజేసి మెమోరోను అలాగే పంచాయతీ పరిధిలో ఉన్న 20 మంది విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు. అనంతరం రిటైర్డ్ హెచ్ఎం దున్న వీరభద్రరావును సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి సుబ్బారావు, కెవిఎస్ ప్రసాద్, మూలారెడ్డి, రాజు, ఎ.రామకృష్ణ, పివివి సుబ్బిరెడ్డి, కె.అబ్బిరెడ్డి, గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

ప్రమోద్కుమార్కు అవార్డు

ప్రజాశక్తి-తాళ్లపూడి

శతాధిక కవితలు రచించిన వర్ధమానకవి డాక్టర్ జొన్నకూటి ప్రమోద్కుమార్ అంతర్జాతీయ శతాధిక కవి సమ్మేళనంలో మరో అవార్డు అందుకోవడం శుభ పరిణామమని జనహిత సేవా సమితి సభ్యులు అన్నారు. పైడిమెట్టకు చెందినకవి జొన్నకూటి శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో కర్నూలులోని టిజివి కళాక్షేత్రంలో జరిగిన అంతర్జాతీయ కవి సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆయన రచించిన 'కాలుష్యం కోరల్లో' కవితను గానం చేసి సత్కారం అందుకున్నారు. సమ్మేళనంలో పాల్గొన్న 150 మంది కవుల్లో ప్రమోద్కు శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ అధ్యక్షులు కత్తిమండ ప్రతాప్ తదితరుల చేతుల మీదుగా ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందుకున్నారు. కార్యక్రమంలో జాతీయ సమన్వకర్త కె.రమాదేవి, జాతీయ మహిళా అధ్యక్షులు సిహెచ్.లలిత, రాష్ట్ర అధ్యక్షులు హరి సర్వోత్తమరావు తదితరులు పాల్గొన్నారు. జనహిత సేవా సమితి సభ్యులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

ఇటీవల వేరువేరు కుటుంబాల్లో మృతి చెంది, గాయాల పాలైన కుటుంబ సభ్యులను పిఠాపురం ఎంఎల్ఎ పెండెం దొరబాబు ఆదేశాల మేరకు సోమ వారం బాధిత కుటుంబాలను ఎంపిపి కారే సుధా శ్రీనివాస్ పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. నాగులపల్లికి చెందిన కూనిశెట్టి రాజశేఖర్ కుటుంబ సభ్యులకు రూ.పదివేలు, పొన్నాడకు చెందిన కాకాడ శేషు కుటుంబ సభ్యులకు రూ.ఐదు వేలు, కొత్త మూలపేటకు చెందిన గురజాపు సత్తులు గాయాలవడంతో రూ.ఐదు వేలు నగదు అందజేశారు. అనంతరంఉప్పాడ నాయక కాలనీ-2 లో మత్స్యకారులకు వలలు బాగు చేసుకునేందుకు వీలుగా ఉండేందుకు ప్లాట్ఫాం నిర్మాణానికి ఎంపిపి నిధులు నుండి రూ.5 లక్షల విడుదల చేసి శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు కార్యక్రమంలో ఉప్పాడ సర్పంచ్ ఉమ్మడి మేరీ జాన్, మండల అధ్యక్షులు ఆనాల సుదర్శన్, ఎంపిటిసిలు మెరుగు ఎల్లాజీ, అనిశెట్టి సుభాషిని, నడింపల్లి సుగుణ నల్లబాబు, దాకే రాజ్ కుమార్ పాల్గొన్నారు

గోకవరం డిపోను తనిఖీ చేసిన ఆర్టిసి ఎమ్డి

ప్రజాశక్తి- గోకవరం

గోకవరం ఆర్టిసి డిపోను ఎమ్డి ద్వారకా తిరుమలరావు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. బస్టాండు, గ్యారేజీ, డిపో పరిసరాలను పరిశీలించారు, గ్యారేజీ సిబ్బందితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏప్రిల్ నెలలో అత్యధిక ఆయిల్ సేవ్ చేసిన డ్రైవర్స్ కండక్టర్స్ను అభినందించి, ప్రశంసా పత్రాలు అందజేశారు. సిబ్బంది ప్రయాణికులతో సఖ్యతగా మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈడి బ్రహ్మానందరెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి రోజూ డ్రైడే పాటించాలి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ప్రతి రోజూ డ్రైడేగా పాటించాలని తణుకులోని జాతీయ కీటక జనిత వ్యాధుల నివారణ కేంద్రం సబ్ యూనిట్ ఆఫీసర్ జి.వెంకటేశ్వరరావు ప్రజలకు సూచించారు. రామకృష్ణకాలనీలో ఆయన సోమవారం పర్యటించారు. కార్యక్రమంలో వార్డు హెల్త్ సెక్రెటరీ సత్యవతి, హెల్త్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

డాక్యుమెంటు పోయినది

నూరానేని కృష్ణచైతన్య S/o రామలింగేశ్వరరావు, వయస్సు 36సం॥, ఆధార్ నెం: 9443 0009 2493 జీడిగుంట వాస్తవ్యుడనైన నేను ది.15-05-2023 తేదీన నిడదవోలులోని జిరాక్స్ షాపులో జిరాక్స్ నిమిత్తం డా.నెం. 2481 ఆఫ్ 1986 నెంబరు గల నా స్థలం లింకు డాక్యుమెంటును తీసుకొని వెళుతుండగా ఆటోలో ఒరిజనల్ లింకు డాక్యుమెంటు జారిపోయినది. కావున సదరు డాక్యుమెంటు దొరికినవారు ఈ క్రింది అడ్రసుకు చేర్చడం గానీ లేదా క్రింది ఫోన్ నెంబరుకు ఫోన్ చేసినచో నేనే వచ్చి తీసుకొనగలవారము.

అడ్రస్:
డోర్.నెం:12-16-37/1సి, గాంధీనగర్,
2వ వీధి, నిడదవోలు,
పిన్: 534 301, తూ॥గో॥ జిల్లా
సెల్: 7893728525, 9885360266

అందచేసిన వారికి తగిన పారితోషకం ఇవ్వబడును.

జర్నలిస్టుల భద్రతకు చట్టం చేయాలి

ప్రజాశక్తి - గోపాలపురం

జర్నలిస్టులపై దాడులు చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని, జర్నలిస్టుల భద్రతకు చట్టాన్ని తీసుకురావాలని గోపాలపురం విలేకరులు కోరారు. సోమవారం ఈ మేరకు తహశీల్దార్కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా గోపాలపురం ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ ఎ.అనిల్ మాట్లాడారు.కడప ఎంపీ అవినాష్రెడ్డి సిబిఐ కోర్టుకు హాజరవుతున్నారని తెలిసి వార్తలు కవర్ చేసేందుకు వెళ్లిన పలువురు విలేకరులపై అవినాష్రెడ్డి అనుచరులు దాడి చేశారన్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. హైదరాబాదులో జర్నలిస్టులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో విలేకరులు రామారావు, కృపా రావు, మాణిక్యాలరావు, రత్నకిషోర్, గాబ్రియేల్, హరి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి - ఆలమూరు

సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. ఆలమూరు పరిధిలోని సోమ వారం మండల వైసిపి నాయకులు ఆధ్వర్యంలో గడప..గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఎంఎల్ఎ గ్రామంలో పర్యటిస్తూ ప్రభుత్వ పరంగా అందుతున్న అభివృద్ధి పథకాలపై ఆరాతీశారు.

సామర్లకోట పురపాలక సంఘం
ఇంజనీరింగ్ విభాగము

ఆర్.ఒ.సి. నెం. 728/2020-ఇ1 తేది. 22-05-2023

ఇ-ప్రొక్యూర్మెంట్ షార్టు టెండరు నోటీసు

సామర్లకోట పురపాలక సంఘం 15వ ఆర్థిక సంఘ అన్టైడ్ (2020-21) రెండవ విడత నిధులతో ఎస్టిమేట్ కాంట్రాక్టు విలువ రూ. 9.88 లక్షలతో 4 పనులను మరియు 15వ ఆర్థిక సంఘ అన్టైడ్ (2021-22) 1వ మరియు 2వ విడత నిధులతో ఎస్టిమేట్ కాంట్రాక్టు విలువ రూ. 8.34 లక్షలతో 6 పనులను చేయుటకు ఇ-ప్రొక్యూర్మెంట్ పద్ధతిని ఆన్లైన్ ద్వారా టెండర్లు కోరబడుచున్నవి.

1. షెడ్యూల్ డౌన్ లోడింగ్ ప్రారంభ తేది : ది.23-05-2023 ఉదయం గం॥ 10.30ల నుండి
2. టెండర్లు స్వీకరణకు ముగింపు తేది : ది.30-05-2023 సాయంత్రం గం॥ 4.30ల వరకు

తదుపరి వివరాల కొరకు www.eprocurement.gov.in నందు 'e' ప్రొక్యూర్మెంట్ మార్కెట్ వెబ్సైట్ నందు పొందవచ్చు.

సం/- **కమిషనరు, సామర్లకోట పురపాలక సంఘం**

మహారాజశ్రీ కాకినాడ 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

O.S. 62/2006
I.A. 567/2013, I.A. 297/2019

Between:
మండా మురళీకృష్ణ -పిటీషనరు
AND
మండా సుబ్బారాయుడు వగైరాలు -రెస్పాండెంట్లు

R-2: రాయుడు అప్పలకొండ, W/o. శ్రీను, గృహిణి, యు.కొత్తపల్లి, యు.కొత్తపల్లి మండలం.
R-3: అంగాడ అచ్చియమ్మ, W/o. సత్యనారాయణ, గృహిణి, బండగుంట, వి.ఎస్.లక్ష్మీ మహిళా కాలేజి ఎదురుగా, సూర్యారావుపేట శివారు, కాకినాడ మండలం.
R-4: కొప్పిశెట్టి నారాయణమ్మ, W/o. వెంకటరమణ, గృహిణి, రమణక్కపేట, పిఠాపురం మండలం.
R-5: అక్కిన వరలక్ష్మి, W/o. సూర్యచంద్రరావు, గృహిణి, మురారి, గండేపల్లి మండలం.
R-6: అక్కిన సూర్యచంద్రరావు, S/o. నరశింహమూర్తి, వ్యవసాయం, మురారి, గండేపల్లి మండలం.
R-7: అక్కిన సత్యవాణి, D/o. సూర్యచంద్రరావు, మురారి, గండేపల్లి మండలం.
R-8: దేశిన సత్యవర్షిని, D/o. సూర్యనారాయణమూర్తి, వేట్లపాలెం, సామర్లకోట మండలం.
R-9: యార్లగడ్డ ఫణిగోపాల్, S/o. కోటయ్య, సామర్లకోట, సామర్లకోట మండలం.

పై నెంబరు పిటీషనును పిటీషనరు ఫైనలు డిక్రీ పిటీషనులో జారీ కాబడిన ఆర్డరును Review చేయమని కోరుతూ దాఖలు చేయడమైనది. సదరు పిటీషను మీయొక్క హాజరుకై **ది.వి. 15-06-2023వ తేదీకి వాయిదా అయి వున్నది.** కావున పై తేదీనాడు **శ్రీ కోర్టు వారి ఎదుట ఉదయం 10.30 గం॥లకు** స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి అభ్యంతరములు యున్న యెడల తెలుపుకొనగలరు. లేనియెడల సదరు పిటీషను మీ పరోక్షములో నిర్ణయించబడునని గ్రహించగలరు.

కె.వి.ఎస్.వి.లక్ష్మాజీరావు
కె.వి.వి.చలపతి
కాకినాడ అడ్వకేట్స్, కాకినాడ
13-5-2023

మహారాజశ్రీ 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, అమలాపురం

I.A. No. 8/2022 in A.S.S.R. No. 1892/2016
మరియు
A.S.S.R. No. 1892/2016

Between:
తుమ్మలపల్లి శ్రీలక్ష్మి గంగమాంబ
-పిటీషనర్/ అప్పిలెంట్/ 7వ డిఫెండెంటు
మరియు

1. పులవర్తి వీర వెంకట శేషారత్నం, భర్త: లేటు కృష్ణమూర్తి, 70 సం॥లు, డో.నెం. 33-1-36, ఊర్వశి టాకీస్ రోడ్డు, మంగళవారపుపేట, రాజమండ్రి. *-రెస్పాండెంటు/వాది*
2. ఆచంట వెంకట రెడ్డియ్య గుప్త, తండ్రి: లేటు సూర్యనారాయణమూర్తి, 57 సం॥లు, డో.నెం. 6-59, 1వ వీధి, గణపతి నగర్, మల్లయ్యపేట, రాజమండ్రి. *-రెస్పాండెంటు/1వ ప్రతివాది*
3. ఆచంట లక్ష్మి సత్యవతి, భర్త: లేటు వెంకట సూర్యప్రకాశరావు, 68 సం॥లు, బ్యాంక్ ఆఫ్ బరోడా దగ్గర, దుద్దుకూరు (V), దేవరపల్లి మండలం, పశ్చిమగోదావరి జిల్లా *-రెస్పాండెంటు/2వ ప్రతివాది*
4. ఆచంట నాగ సూర్యనారాయణమూర్తి, తండ్రి: లేటు వెంకట సూర్యప్రకాశరావు, 40 సం॥లు, బ్యాంక్ ఆఫ్ బరోడా దగ్గర, దుద్దుకూరు (V), దేవరపల్లి మండలం, పశ్చిమగోదావరి జిల్లా. *-రెస్పాండెంటు/3వ ప్రతివాది*
5. కొత్త నాగ రాజకుమారి, భర్త: వీర వెంకట సత్యనారాయణ, 42 సం॥లు, C/o. వి.వెంకటరావు, డో.నెం. 16/బి, 11-10, తంగెళ్ళమూడి (V), ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లా. *-రెస్పాండెంటు/4వ ప్రతివాది*
6. సలాది నాగ పద్మిని, భర్త: సుబ్బారావు, 38 సం॥లు, మందరపు వారి వీధి, రైల్వేస్టేషన్ దగ్గర, తణుకు, పశ్చిమగోదావరి జిల్లా. *-రెస్పాండెంటు/5వ ప్రతివాది*
7. దారా బేబి, భర్త: నాగరాజు, 37 సం॥లు, యల్లావారి వీధి, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లా. *-రెస్పాండెంటు/6వ ప్రతివాది*
8. ఆచంట నూకరత్నం, భర్త: లేటు వెంకట రెడ్డియ్య, 64 సం॥లు, డో.నెం. 6-59, 1వ వీధి, గణపతినగర్, మల్లయ్యపేట, రాజమండ్రి. *-LR of 1వ ప్రతివాది*
9. సింహాద్రి నాగ వీర వెంకట సత్యసాయి సూర్య లక్ష్మి రాజరత్న కృష్ణవేణి, భర్త: చిన వీరభద్రరావు, 41 సం॥లు, డో.నెం. 6-59, 1వ వీధి, గణపతినగర్, మల్లయ్యపేట, రాజమండ్రి. *-LR of 1వ ప్రతివాది*
10. నాగమల్లి వెంకట సత్యరత్నమాల, భర్త: నాగేంద్రబాల దీపక్, 39 సం॥లు, డో.నెం. 6-59, 1వ వీధి, గణపతి నగర్, మల్లయపేట, రాజమండ్రి. *-LR of 1వ ప్రతివాది*
11. ఆచంట శ్రీ వెంకట శ్రీనివాస్, తండ్రి: లేటు వెంకట రెడ్డియ్య గుప్త, 37 సం॥లు, డో.నెం. 6-59, 1వ వీధి, గణపతి నగర్, మల్లయ్యపేట, రాజమండ్రి. *-LR of 1వ ప్రతివాది*

(రెస్పాండెంట్స్ 8 to 11 లు LR of 2వ రెస్పాండెంటు/ 1వ ప్రతివాది)

ప్రకటన

పై నెంబరు I.A. No. 8/2022 మరియు A.S.S.R. No. 1892/2016 నందు 4వ మరియు 5వ రెస్పాండెంట్లు అయిన మీకు అనేక పర్యాయములు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపినప్పటికి మీరు సదరు నోటీసులు అందుకోని కారణం చేత శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం 4వ మరియు 5వ రెస్పాండెంట్లు అయిన మీకు యిందుమూలంగా తెలియచేయునది ఏమనగా సదరు పై నెంబరు పిటీషన్ మరియు అప్పీలు పై కోర్టు నందు ది. 03-07-2023వ తేదీకి వాయిదా అయి వున్నది. 4, 5 రెస్పాండెంట్లు అయిన మీకు యిందుమూలముగా తెలియచేయుదినది ఏమనగా, సదరు **03-7-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు (న్యాయవాది) గారి ద్వారా గాని హాజరయి మీకు గల ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. అట్లు కాని యెడల మీ పరోక్షమున శ్రీ కోర్టు వారు తీసుకొను తదుపరి చర్యలకు మీరు బాధ్యులగుదురని శ్రీ కోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి యీ ప్రకటన ద్వారా తెలియచేయమైనది.

పొన్నాడ సూర్యారావు
రాజోలు న్యాయవాది, రాజోలు
ది. 21-5-2023 సెల్: 9849123496